జర్నలిస్ట్‌ల ఆరోగ్యానికి భరోసా

జర్నలిస్ట్ లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 12: జర్నలిస్ట్‌ల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి సఫిల్‌గూడలో జరిగిన ప్రమాదంలో గాయపడి దుండిగల్‌లోని అరుంధతి దవాఖానలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ లక్ష్మారెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే పరామర్శించారు.

అధికారులపై దాడికి నిరసన

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు, సిబ్బంది

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 12: అధికారులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు.విరారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగిచెర్ల గ్రామంలో సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద భోజన విరామ సమయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్ రూరల్: వికారాబాల్ కలెక్టర్, రెవెన్యూ సిబ్బందిపై దాడికి నిరసనగా ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్, సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్,నవంబర్12: చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం పర్యటించారు. కాలనీల్లో సమస్యలను తెలుసుకుంటూ, కాలనీవాసుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మల్లికార్జున్‌నగర్‌కాలనీలో అభ్యక్షుడు అశోక్‌చారి, కాలనీ కార్యవర్గం అభ్యర్థన మేరకు కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలను పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు అందజేశారు. సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను పునరుద్ధరించాలి

కమిషనర్ పంకజకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, నవంబర్ 12: బస్తీ దవాఖానల ద్వారా ఆరోగ్య సేవలు విస్తరించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరిలోని రామాయలయం వద్ద ఉన్న కమ్యూనిటీహాల్‌లో బస్తీ దవాఖాన సేవలు పునరుద్ధరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ హెల్త్ అసిస్టెంట్ కమిషనర్ పంకజకు కార్పొరేటర్ మంగళవారం వినతిపత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

మల్లాపూర్, నవంబర్ 12: కాలనీలో విద్యుత్ సమస్యతో పాటు పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను చేపట్టాలని మంగళవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌కు సోనియా గాంధీనగర్ ఫేజ్-1 కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు భిక్షపతి, కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి రాములు, రాజు, బాలనర్సింహా, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కిసాన్ విజ్ఞాన యాత్ర

ఉప్పల్, నవంబర్ 12 : నాచారంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో కిసాన్ విజ్ఞాన యాత్ర మంగళవారం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ చిలక శివ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎడ్యుకేషన్ ట్రిప్‌లో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రకృతితో సంబంధాలను మెరుగుపరిచేవిధంగా కిసాన్ థీమ్ పార్కు పర్యటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొలంలో నాట్లు వేస్తున్న విద్యార్థులు

రెండేండ్లు అయినా లీకేజీని సరి చేయరా?

- వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు
- రోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంత

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు, రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత

మేడ్చల్, నవంబరు 12 : ఒకప్పుడు తాగునీటి కోసం తల్లిడిల్లిన మేడ్చల్ పట్టణానికి స్వచ్ఛమైన నీటిని అందించేందుకు గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి, మిషన్ భగీరథ పథకం తెచ్చి నీటిని అందజేసింది. ఈ పథకం నిర్వహణలో మాత్రం అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. ఒక చోట ఏర్పడిన నీటి పైపులైన్ లీకేజీని సరిచేయకపోవడంతో నీరు వృథాగా రోడ్డుపై పరుగులు పెడుతుంది. అంతేగాకుండా లీకేజీలతో తాగునీరు సైతం కలుషితం అవుతుంది. మేడ్చల్ పట్టణంలోని కిష్టాపూర్ దారిలో ఓ ప్రైవేట్ హాస్టల్‌కు సమీపంలో మిషన్ భగీరథ నీటి పైపులైన్‌కు లీకేజీ ఏర్పడింది. ఆ లీకేజీ నుంచి నీరు ఊటలాగా పైకి వస్తూ రోడ్డుపై చిన్న గుంత ఏర్పడింది. దాన్ని సరి చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో లీకేజీతో పెద్ద గుంత ఏర్పడింది. ఈ విషయాన్ని 'సమస్తే తెలంగాణ' ప్రముఖంగా ప్రచురించే వరకు స్పందించలేదు. ఆ తర్వాత అధికారులు మరమ్మతు చర్యలకు ఉపక్రమించారు. రోడ్డును తవ్వేసి, మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతు చేసి, లీకేజీని సరి చేసేందుకు ప్రయత్నించారు. అయితే పూర్తి స్థాయిలో లీకేజీని సరి చేయలేకపోయారు. కొన్ని రోజుల తర్వాత పైపులైన్ పరిస్థితి యథావిధిగా మారింది. పైపులైన్ లీకేజీ పెద్దదిగా కావడంతో నీటి వృథా మరింత పెరిగింది. రోడ్డుపై ఏర్పడిన గుంత కూడా మరింత పెద్దదిగా మారి, నీరు నిలిచి ఉంటున్నాయి. దాదాపు రెండేండ్లుగా మిషన్ భగీరథ నుంచి నీరు లీకవుతున్న పూర్తి స్థాయిలో సరి చేయలేకపోతున్నా అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ లీకేజీని సరిచేయడంతో పాటు రోడ్డుపై రాక పోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

నాచారంలో సమస్యలు పరిశీలిస్తున కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, నవంబర్ 12: వరదముందపు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని నాచారం డివిజ న్ కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని సాయినగర్, శ్రీరాఘవేంద్రనగర్, కాంక్రీట్ ప్లాజ్ అపార్టుమెంట్, రాఘవేంద్రనగర్ ప్రాం తాల్లో సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్య లు చేపడతామన్నారు. ఈ మేరకు నాచారం డివిజన్‌లోని కాలనీల్లో మంగళవారం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ బాల కృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్,నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, బుచ్చన్న, పాల్గొన్నారు.

పార్కు చేసిన బైక్ చోరీ

ఘట్‌కేసర్,నవంబర్12: పార్కు చేసిన బైక్ చోరీ అయిన ఘటన పోచారం మున్సిపాలిటీలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో నివాసం ఉండే ఎం.విశ్వానికేతన్ తన బైక్‌ను అన్నోజిగూడ ఫ్లైఓవర్ వద్ద పార్కుచేసి ఉద్యగానికి వెళ్లి తిరిగి వచ్చే సరికి తన బైక్ కనిపించడం లేదు.పోచారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌వైఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చిత్ర నిర్మాత కిశోర్ రాఠీ, ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డి, హీరో శ్రీహర్ష తదితరులు

మేడ్చల్, నవంబరు 12: ప్రముఖ చలనచిత్ర నిర్మాణ సంస్థ మనీషా ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఎల్‌వైఎఫ్(లవ్ యువర్ ఫాదర్) పోస్టర్‌ను గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో మంగళవారం ఆవిష్కరించారు. చిత్ర నిర్మాతలు కిశోర్ రాఠీ, అన్నపురెడ్డి సామ్రాజ్య లక్ష్మి కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డితో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కథానాయకుడు శ్రీహర్ష, కథానాయకురాలు సింగ, దర్శకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

శామీర్‌పేట, నవంబర్ 12: రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కారులో కర్కపట్ల ఫార్మా కంపెనీల నుంచి నలుగురు వ్యక్తులు జగ్గంగూడ-బొమ్మరాశిపేట రోడ్డులో వస్తున్నారు. ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి కల్వర్టు దగ్గర ముందు టైర్ రాయిపైకి ఎక్కడంతో అదుపుతప్పి కల్వర్టు కిందకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయాలపాలైన వ్యక్తులను చికిత్స నిమిత్తం ఆర్‌వీఎం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గాయాలపాలైన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

మానసిక దివ్యాంగులకు పథకాలపై అవగాహన

మేడ్చల్, నవంబరు 12 : మానసిక దివ్యాంగులు ప్రభుత్వం, దాతలు అందిస్తున్న చేయూతను వినియోగించుకోవాలని సికింద్రాబాద్ ఎంఆర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు సూచించారు. మేడ్చల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల మనో వికాస కేంద్రంలో మంగళవారం మానసిక దివ్యాంగులకు కల్పిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మరియా, కరస్పాండెంట్ సిస్టర్ జాయిస్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే నివాళి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, నవంబర్ 12: బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు తిరుమల్‌రావు జయంతి సందర్భంగా నాచారంలోని వీఎస్‌టీకాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఇటీవల మృతిచెందిన తిరుమల్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 12: బీసీ కులగణనపై ప్రజలు అపోహలు పడొద్దని ప్రతి ఒక్కరూ సహకరించి భాగస్వాములు కావాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లారెడ్డి, కులగణన ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో కులగణన సర్వేను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్

కబడ్డీ పోటీల్లో ఉప్పల్ ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఉప్పల్, నవంబర్ 12: ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన పోటీల్లో ఉప్పల్ జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. అదేవిధంగా అండర్ 14 విభాగంలో మాదారం భువనగిరి జిల్లాలో జరిగిన పోటీల్లో గమ్యశ్రీ 3వస్థానంలో విజయం సాధించారు. వరంగల్‌లో జరిగిన అండర్ 14 విభాగంలో బాలుర విభాగంలో పెన్సింగ్‌లో భరత్ వెండి పతకాన్ని సాధించారని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ప్రతిభచాటిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఉప్పల్ జోనల్ సెక్రటరీ పద్మావతి అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ఉప్పల్,నవంబర్ 12: విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారంవిద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ ఏఈ ఎం.నిఖిల్ తెలిపారు. ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీ టెంపుల్ ఫీడర్ పరిధిలోని ఉప్పల్ కల్వా, టెంపుల్‌లేన్, వెంకటేశ్వర కాలనీ,పద్మావతికాలనీ, శ్రీనగర్‌కాలనీలలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు. హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్‌కాలనీ, వీవీనగర్, బృందావన్‌కాలనీ, స్నేహనగర్, వసంత్‌విహార్‌కాలనీ, తదితర కాలనీలలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ ఉండదని హబ్సిగూడ ఏఈ వి.గణేశ్ తెలిపారు.

శామీర్‌పేట పరిధిలో..

శామీర్‌పేట: 33/11కేవీ తూంకుంట సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ తూంకుంట, 11కేవీ గాయత్రి,11కేవీ అలంకృత ఫీడర్ల పరిధిలో తూంకుంట, ద్వారకపురి కాలనీ, మందాయిపల్లి, వెంకటాద్రిటౌన్ షిప్, ఏసీఈ వెంచర్, డోవా, రమాచంద్ర కాలనీ, బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని శామీర్‌పేట ఏఈ రాఘవేందర్ రావు తెలిపారు.

మల్లాపూర్‌లో ..

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ లక్ష్మీనర్సింహానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4:30 వరకు బీరప్పగడ్డ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లైన్,మైఫ్లవర్ హైట్స్, గ్రాండ్ లక్ష్మీనర్సింహా కాలనీ, బీఅండ్ సీ, ఎస్టేట్, మెహుల్ వి. మెట్రా వెంచర్‌లలో విద్యుత్ ఉండదని ఏఈ నాగరాజ్ తెలిపారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని 11కేవీ కృపానంద, ఎం.కే నగర్, భవాణినగర్ ఫీడర్ల పరిధిలో బుధవారం ఉదయం 11.00నుంచి సాయంత్రం 4.30వరకు వెస్ట్ ఆనంద్‌బాగ్, ఏడీఆర్ వెనకవైపు, కృపానంద అపార్టుమెంట్స్, మల్లికార్జునగర్,గౌతంనగర్, మధుసూదన్‌నగర్, సంతోషిరెడ్డినగర్, సాయినగర్ కాలనీలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

మేడ్చల్ పరిధిలో..

మేడ్చల్ : గౌడవెల్లి గ్రామం, పరిసర ప్రాంతాల్లో ఉన్న కంపెనీలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, అలాగే ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మేడ్చల్ పట్టణంలోని ఇంద్రానగర్, కిందిబస్తీ, మజీద్, బ్యాంక్ కాలనీ, పాత గ్రామ పంచాయతీ, సంతోషిమాత ఆలయం, మార్కెట్, చాకలి బస్తీ, బృందావనం కాలనీ, టీచర కాలనీ, జ్యోతినగర్ వెంచర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నామని పట్టణ ఏఈ రాంబాబు తెలిపారు.

రేపటి నుంచి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

నేరేడ్‌మెట్, నవంబర్ 12: ఈనెల 14 నుంచి 16 వరకు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ జరగనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరి పిల్లలమర్రి రమేష్ తెలిపారు. ఈ టోర్నమెంట్ నాగోలులోని ఆర్ 3 (ఎస్ జోన్)బ్యాడ్మింటన్ అకాడమిలో జరగనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఓపెన్ అండర్ 11, అండర్ 13 బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, జనరల్ సెక్రటరి ప్రభాకర్ భాస్కర్, కోశాధికారి వికాస్ హర్షయాదవ్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులతో పాటు ప్రసంసా పత్రాలను అందిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

అయ్యప్ప పడి పూజలో అయ్యప్ప స్వాములతో పాల్గొన్న భక్తులు

మల్లాపూర్, నవంబర్ 12: చర్లపల్లి డివిజన్ బీఎన్‌రెడ్డినగర్ కాలనీలో అయ్యప్ప మహాపడి పూజను గురుస్వామి పైళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కర్చర్ల రాజు గురుస్వామి 22వ మహా పడి పూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు భల్వంతరెడ్డి, సుధర్శన్, వెంకటరెడ్డి, భాను ప్రకాష్, శ్రీనివాస్, హరి, కర్చర్ల ఈశ్వరప్ప, గంగమ్మ, రమ, సంగప్ప, ఆనంద్, హన్మంత్, జశ్వంత్, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇద్దరు అదృశ్యం

జవహర్‌నగర్, నవంబర్ 12: ఇద్దరు అదృశ్యమైన సఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం...తుకారంగేట్ వడ్డెరబస్తీలో దారంగుల హరీశ్, తల్లి లక్ష్మి, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నారు. హరీశ్ తల్లి లక్ష్మి(56) 15 రోజుల నుంచి కౌకూర్ ప్రాంతంలోని ఓం శ్రీ గ్రాండ్ అపార్ట్‌మెంట్‌లో హౌస్ కీపింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంది. ఈనెల 1న ఓం శ్రీ గ్రాండ్ అపార్ట్‌మెంట్‌లో ఎవరికి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో లక్ష్మి ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో కాప్రా మండల పరిధి సాయిబాబానగర్ పోచమ్మగుడి సమీపంలో అనుప్ సోమంత కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఈనెల 4న తన మామగారైన నాగేంద్రనాథ్ భునియా(74) వాకింగ్ కోసమని బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం వెతికిన సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇటుక బట్టీ కార్మికురాలు మృతి

కీసర, నవంబర్ 12: ఇటుక బట్టీలో పనిచేసే ఓ మహిళ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో మృతి చెందిన సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

సీఐ వెంకటయ్య కథనం ప్రకారం..మహబుబునగర్ జిల్లా వనపర్తి, మదనాపురం గ్రామానికి దేవర్ల ఈరమ్మ (23) తన భర్తతో కలిసి కీసరలోని శివ శంకర్ ఎంటర్ ప్రైజెస్ బ్రిక్స్ కంపెనీలో రోజు వారీ కూలీగా పనిచేస్తుంది. రోజు మాదిరిగానే మంగళవారం ఇటుక బట్టీలో ఈరమ్మ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడటంతో ఆమె తలకు బలమైన గాయమైంది. హుటాహుటిన ఆమెను తోటి కార్మికులు చీర్యాల్ చౌరస్తాలోని విజయ ట్రామా దవాఖానకు తరలించారు.అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమగ్ర సర్వేలో కుటుంబ వివరాలు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా, నవంబర్ 12: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక , ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన కుటుంబ వివరాలు అందజేశారు. సైనిక్‌పురిలోని తన నివాసానికి జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆధ్వర్యంలోని మంగళవారం ఎన్యుమరేటర్లకు సర్వేకు సంబంధించి కుటుంబ పూర్తి వివరాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు తన కుటుంబ వివరాలను అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్

విద్యార్థినీలను అభినందించి సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ స్నేహలత

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 12:క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల(మహేంద్రహిల్స్) ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్‌లోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఈనెల 9, 10 తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని సింథటిక్ ట్రాక్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్ షిఫ్‌లో పాల్గొన్నారు. మహేంద్రహిల్స్ డిగ్రీ కళాశాల క్రీడా అకాడమీకి చెందిన బాలికలు పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచి బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. క్రీడల్లో పాల్గొన్న మల్లిక 2 బంగారు,నేరెళ్ల అనుష 2 రజత,1 కాంస్య,నరాల బుచ్చమ్మ 2 బంగారు,1 రజత,1 కాంస్య,సత్యకు 1 బంగారు,చైతన్యకు 1 కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థినీలను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వరూప రాణి, విజయలక్ష్మి, లక్ష్మి, మోహిని, వసంత, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు

జవహర్‌నగర్, నవంబర్ 12: విశాలమైన రోడ్లతో జవహర్‌నగర్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని మేయర్ శాంతి అన్నారు. కార్పొరేషన్‌లోని 21వ డివిజన్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధు లు రూ. 10లక్షలతో గాంధీనగర్‌కాలనీలో మంగళవారం భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, నాయకుడు సదానంద్, బాల్‌రాజ్, యాదగిరియాదవ్, రాంచందర్, సాంబయ్య, న